విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, మంగళవారం 09, డిసెంబరు 2025

ప్రైవేట్ బస్సుకు జరిమానా..

విశాలాంధ్ర - డోన్ రూరల్: వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను చూసుకొని ప్రయాణాలు చేయడం మంచిదని ఆర్టీఓ క్రాంతి కుమార్ అన్నారు. బీహార్‌కు చెందిన ట్రావెల్ పాయింట్‌కు సంబం దించిన బస్సు గోరకపూర్ నుండి అనంతపూర్‌లో ప్రయనీకులను వదిలి తిరిగి అనంతపురం నుండి హైదరాబాద్‌కు ఏడుగురు ప్రయనీ కులతో వెళుతుండగా ఆర్టీఓ క్రాంతి కుమార్, సిబ్బంది బస్సును ఆపగా డ్రైవర్ బస్సును ఆపకుండా అతివేగంగా నడుపుకుంటూ పారిపోవాడానికి ప్రయత్నించాడనీ,బస్సును కారులో వెంబడించి జగదుర్తి సమీపంలో హైవే పై ఆపి బస్సు యొక్క పర్మిట్ అడగ్గా బస్సు డ్రైవర్ చాలా దురుసుగా ప్రవర్తించి బస్సు పర్మిట్ చూపించడానికి నిరాకరించడంతో బస్సు యొక్క రికార్డులు ఆన్లైన్లో పరిశీలించడంతో రోడ్డు టాక్స్ లేదని గుర్తించి వాహనానికి రూ.4,91,000లు జరిమానా విధించడం జరిగిందని డోన్ మోటారు వాహనముల తనిఖీ అధికారి టీ క్రాంతి కుమార్ తెలిపారు.

అమాయకులను మోసం చేస్తే కఠిన చర్యలు



విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తూ పేదలకు అంటగడుతు మోసాలకు పాల్పడుతున్న దళారులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ రమేష్ బాబు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు, భూములను ఆక్రమించుకుంటూ కొందరు దళారులు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సహకారంతో దళారులు, ఆక్రమణదారులను గుర్తించి చర్యలు తీసుకుంటామని, వారిలో మార్పు రాకుంటే రౌడీ షీట్ ఓపెన్ చేయడానికి కూడా వెనుకాడమన్నారు. ప్రజలు కూడా దళారుల మాయ మాటలకు మోసపోయి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. మండల కేంద్రం చుట్టూ విలువైన ప్రభుత్వ స్థలాలు భూముల ఆక్రమణలు అధికమయ్యాయని శాంతి భద్రతల సమస్యగా మారుతున్నదన్నారు.కొందరు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఫేక్ డాక్యుమెంట్స్ తో ఇంటి స్థలాలుగా మార్చి పేదలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. కొనుగోలుదారులు,ప్రజలు ఇంటి స్థలాలు, భూములు కొనుగోలు చేసేటప్పుడు అన్ని పత్రాలను జాగ్రత్తగా చూసి కొనుగోలు చేయాలని తెలిపారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : విద్యార్థులు సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీడీపీవో తేజేశ్వరి అన్నారు. మండలంలోని కోట కందుకూరు గ్రామంలో ఏపీ మోడల్ స్కూల్ లో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సంరక్షణ ,సైబర్ నేరాలు బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాల్య వివాహాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు. సెల్ ఫోన్‌కి దూరంగా ఉండి చదువు పట్ల శ్రద్ధ వహించి మీ భవిష్యత్తును మీరే విజయవంతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అనంతరం స్కూల్ పిల్లలతో షేక్ షాహీన్, వారి టీం కలిసి మొక్కలను నాటారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, స్కూల్ ప్రిన్సిపాల్ రాజు, అంగన్వాడి కార్యకర్తలు, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూ సమస్యపై అధికారుల విచారణ

విశాలాంధ్ర-కొత్తపల్లి: మండల పరిధిలోని గువ్వలకుంట్ల ఎస్సీకాలనీలోని ఓ భూ సమస్యపై రే వెన్యూ, సర్వే అధికారలు విచారణ చేపట్టారు. సోమవారం ఆత్మకూరు రెవెన్యూ డివిజన డీప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే రవీంద్ర పాల్ మండల ఇన్చార్జ్ సర్వేయర్ రాజశేఖర్ కలసి వివాస్పద స్థలాన్ని పరిశీలించారు. ముందుగా స్థలం ఎంత ఉంది అన్న సమాచారం కోసం కొలతలు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీజీఆర్ఎస్ నందు గ్రామానికి చెందిన పెరుమాళ్ళ సత్యరాజు అనే వ్యక్తి తనకు చెన్నుని అరుగు వద్ద స్థలం. ఉందని అది ఆక్రమణ గురైందని పిర్యాదు చేశారన్నారు. ఆ విషయమై సర్వే నెంబర్ 384 బై 6లో సత్యరాజు అనే వ్యక్తి తనకు 12 గజాల పొడవు 10 గజాల వెడల్పు స్థలం తక్కువగా ఉందని తన స్థలం కొలతవేసి చూపించాలని విద్యాదు చేశారన్నారు. అయితే అందులో కొలతలు వేయగా అతని స్థలం కొలత ప్రకారం ఉందని ఆ స్థలం గ్రామ కంఠంలో ఉందన్నారు. ఇంకా ఎక్కువ స్థలంలోనే అతను ఇళ్లు నిర్మించుకొన్నట్లు నిర్ధారించారు. కొలతలు వేసి ఎవ్వరికి ఎటువంటి సమస్యలేకుండా చూడాలని గ్రామ పంచాయతీ అధికారులకు, రెవెన్యూ అధికారులకు ఆదేశించామన్నారు. ఆయన వెంట వీఆర్వో చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి అరుణబాయి, విలేజ్ సర్వేయర్ శ్రీను గ్రామస్థులు ఆల్ ఫ్రీడ్, ఇక్కరయ్య, రోషన్న జయన్నలు ఉన్నారు.

గాయపడిన వ్యక్తికి సీనయ్య బృందం చేయూత

విశాలాంధ్ర - బనగానపల్లె: గాయపడిన వ్యక్తికి ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షుడు టంగుటూరి సీనయ్య, ఆర్యవైశ్య బృందం చేయూత ఇచ్చింది. దీపావళి పండుగ రోజున కొండపేట అమ్మవారి శాల నందు దీపావళి పండగ పురుష్కరించుకొని టపాసులు కాలుస్తున్న సందరరేలో అమ్మవారి శాలలో పనిచేస్తున్నటువంటి మహమ్మద్ అనే యువకుడికి ప్రమాదవశాత్తు టపాసులు పెలి మొహమంతా తీవ్ర గాయాలయ్యాయి. ఈ సందరరేగా ఆర్యవైశ్యులందరూ ఏకతాటిపై వచ్చి కర్నూల్‌లో ప్రవేట్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య చికిత్స అందించారు. సోమవారం నాడు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో రూ.15వేలు నిత్యవసర సరుకులు, వసుధ ఫౌండేషన్ ద్వారా రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ సీనయ్య సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్యులు, గాదం శెట్టి వేణుగోపాల్, ఇటిక్యాల శరత్ బాబు, ఎస్ ఎస్ ఎం, జక్క శ్రావణ్, కాసుల జంగం శెట్టి ,మల్లారెడ్డి, ఉపాధ్యాయుడు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయక ప్రథమ వార్షికోత్సవం

విశాలాంధ్ర - సంజామల: సంజామల మండలం ముదిగేడు గ్రామంలో వెలసిన వరసిద్ధి వినాయక ప్రథమ వార్షికోత్సవ



సందరరేగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ అరుణమ్మ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి మహేష్, సుజాత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాట్ కర్మయోగి ద్వారా ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఐగాట్ కర్మయోగి యాప్ ముఖ్య భూమిక పోషిస్తోందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ భవనంలో ప్రజా అర్జీల స్వీకరణ అనంతరం పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అవసరమైన ప్రవర్తనా నియమాలు, సిసిఎ రూల్స్ వంటి కోర్సులు ఈ యాప్ ద్వారా వీడియో రూపంలో అందుబాటులో ఉన్నాయని, వీడియోలు చూసిన తర్వాత వచ్చే ప్రశ్నావళికి సమాధానాలు ఇస్తే ఉద్యోగి పేరుతో సర్టిఫికెట్ జారీ అవుతుందన్నారు. ఈ అంశంపై రానున్న కలెక్టర్ల సమావేశంలో కూడా చర్చ జరగనున్నందున, జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ప్రయోజనం పొందాలని సూచించారు.

శాఖలన్నీ కాగితరహిత కార్యాలయాల వైపు అడుగులు వేయాలి : జిల్లా ప్రభుత్వ కార్యాలయాలన్నీ వందశాతం ఈ-ఆఫీస్ అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ఉత్తరాలు, ప్రత్యుత్తరాలు ఈ - ఆఫీస్ ద్వారానే పంపించాలని, ముఖ్యంగా రెవెన్యూ విభాగంలోని ఆర్డీఓలు, తహశీల్దార్లు ఈ ఆఫీస్‌ను సమర్థంగా వినియోగించడం ద్వారా కాగితరహిత కార్యాలయాలుగా రూపుదిద్దుకోవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సర్వే శాఖ ద్వారా లక్షకు పైగా, కలెక్టరేట్ ద్వారా 55 వేల డాక్యుమెంట్లు ఏజెంట్ స్పేస్‌లో అప్లోడ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అయితే ఇరిగేషన్, రిజిస్ట్రేషన్, దేవాదాయ,వాణిజ్య పన్నులు, కాలుష్య నియంత్రణ, విద్యా శాఖ, టౌన్ ప్లానింగ్, మైనారిటీ సంక్షేమం తదితర శాఖలు ఏ ఒక్క డాక్యుమెంట్ కూడా అప్లోడ్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని పెండింగ్‌ను క్లియర్ చేయాలని ఆదేశించారు.

ముగిసిన ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్

విశాలాంధ్ర - బనగానపల్లె: ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీల్లో గ్రాండ్ ఛాంపియన్ షిప్ సాధించిన వారిని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. జెన్ షిటోరియో కరాటే అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఏపీ షిటోరియో కరాటే ఛాంపియన్ షిప్ - 2025 ముగిసింది. కరాటే పోటీలో రాష్ట్రస్థాయి విజేతలుగా నిలిచిన వారికి బిసి రాజారెడ్డి చేతుల మీదుగా కప్పులను అందజేశారు. బాలికల కటా విభాగంలో కర్నూలు డీఎస్ఏ స్టేడియం చెందిన హాసిని బాయి, బాలికల కుమితే విభాగంలో తిరుపతికి చెందిన ఎస్ వెంకట సుజాత, బాలుర కటా విభాగంలో బనగానపల్లె జెన్ స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమికి చెందిన సాయి చరణ్ రెడ్డి, బాలుర కుమితే విభాగంలో బనగానపల్లెకు చెందిన చైతన్య రెడ్డిలు గ్రాండ్ ఛాంపియన్ షిప్ లు సాధించారు. ఈ

మేరకు బిసి రాజారెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించి కప్పులను అందజేశారు. ఈ సందరరేగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ ఏపిఎస్కేయు వైస్ ప్రెసిడెంట్ కే.ప్రతాప్ కుమార్, జనరల్ సెక్రెటరీ విజయ్, జెడ్ఎస్కెఏ నంద్యాల జిల్లా ప్రెసిడెంట్ కళ్యాణ్, జనరల్ సెక్రెటరీ సూర్య వంశీల ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలో ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, తెలంగాణ ప్రెసిడెంట్ సాదక్ భాష పాల్గొన్నారు.

పులుల అంచనా పూర్తి

విశాలాంధ్ర - రుద్రవరం : నల్లమల అడవుల్లో అఖిలభారత పులుల అంచనా ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని రుద్రవరం అటవీ రేంజ్ అధికారి ముర్తుజావలి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ అఖిల భారత పులుల అంచనా 2026లో భాగంగా నల్లమల అటవి ప్రాంతములోని రుద్రవరం అటవిక్షేత్ర పరిధిలో ఈనెల 1 నుంచి సోమవారానికి పులుల గణన ప్రక్రియ పూర్తి అయిందన్నారు.ఇందులో ఫేస్ 1లోని 8 రోజుల ప్రోటోకాల్‌లో భాగంగా మొదటి మూడు రోజులు ప్రతి బీట్ పరిధిలో రోజు 5 కిమీ చొప్పున మొత్తం 15 కిమీ కాలి బాటన నడుస్తూ అటవీ సిబ్బంది మాంసహార జంతువులు అయిన పులి , చిరుత , ఎలుగు బంటి, రేసుకుక్క , అడవిపిల్లి వంటి వాటి యొక్క ప్రత్యక్ష ఆనవాలు ,పరోక్ష ఆనవాలు అయినటు వంటి పెంటికలు,పాదముద్రలు, చెట్లను గీకినా గుర్తులను సేకరించడం జరుగుతోంది. శాఖహార జంతువులను గుర్తించెందుకు ప్రతి బీట్ పరిధిలో గత 3 రోజులు నుంచి ఉదయాన్నే 2 కిమీ ఒకే దిశగా కాలి బాటన నడుస్తూ దుప్పి, అడవి పంది, కొండగొర్రె, కణితి వంటి శాఖహార జంతువులను ,వాటి పెంటికలను అటవీ సిబ్బంది నమోదు చేసి అటవీ ప్రాంతం సహజ ఆవాసం ను అంచనా వేయుటకు వృక్ష సంపదను, గడ్డి ఔషద మొక్కలను నమోదు చేయడం జరుగుతుంది. ఇందులో రాబందుల మరియు ఇతర జాతుల పక్షుల కొరకు కూడా సర్వే చేయడం జరుగుతుంది. మెగా హెర్బీవోర్ జాబితలో అడవి దున్నను కొత్తగా చేర్చటం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

చేతి వృత్తి దారుల సమాఖ్య జిల్లా నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-డోన్ : నంద్యాల జిల్లా సమితి సమావేశంలో సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సమక్షంలో సమాఖ్య జిల్లా నూతన కమిటీను ఎన్నుకున్నట్లు తెలిపారు.అధ్యక్షునిగా ఎం.బాల నరసింహులు(ఆళ్లగడ్డ,వాయిద్యకళా కారులు) కార్యనిర్వాహక అధ్యక్షులుగా కేతం వెంకట శివుడు(ఆత్మకూరు,గొర్రెలు, మేకల పెంపకం దార్ల సంఘం) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.రామ్మోహన్(డోన్,నాయీబ్రాహ్మణ సంఘం) ఉపాధ్యక్షులుగా కె.రంగస్వామి(డోన్,టైలర్)ఎం. శివ నాగయ్య (బనగానపల్లె,మేదర సంఘం) సహాయ కార్యదర్శులుగా బాలు(బేతంచెర్ల, పూసల సంఘం) హరి (స్వర్ణ కారుల సంఘం, డోన్)లను ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగిందని సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న ఆదరణ, పి ఎం జి ఎస్ వై సంక్షేమ పథకాలయిన సబ్సిడీ రుణాలు అర్హులైన చేతి వృత్తి దారులందరికీ తక్షణమే మంజూరు చేయాలని,జిల్లాలో గొర్రెల,మేకల పెంపకం దారుల పట్ల ప్రభుత్వ వెటర్నరీ అధికారులు గొర్రెల,మేకలకు అధిక వర్షాల వల్ల వస్తున్న జబ్బులకు ఇస్తున్న వ్యాక్సిన్ లను,,నట్టల నివారణ మందులను క్షేత్ర స్థాయిలో గొర్రెల,మేకలు ఇవ్వక పోవడంతో పెద్ద సంఖ్యలో చనిపోతున్నందున తక్షణమే అధికారులు సన్నజీవాలైన గొర్రెల, మేకల సంరక్షణ కోసం అందుబాటులో ఉండి స్పందించాలని, చనిపోయిన వాటి స్థానంలో సబ్సిడీతో తిరిగి కొనుగోలు చేసెందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా సమావేశం డిమాండ్ చేసినట్లు తెలిపారు.

కేడీసీసీ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని కెడీసీసీ బ్యాంక్ ఎదురుగా సహకార సంఘ సీఈవోలు సిబ్బంది ఉద్యోగులు సోమవారం ధర్నా చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవోల యూనియన్ నేత కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రుద్రవరం శిరివెళ్ల కంబలూరు యాలూరు బోయలకుంట్ల గోస్పాడు తదితర గ్రామాలలో ఉన్నటువంటి, సీఈవోలు సహకార సంఘ ఉద్యోగులు ధర్నా నిర్వహించి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రేణుక, అసిస్టెంట్ మేనేజర్లు సుబ్బరాయుడు, ప్రియలతలకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందరరేగా సొసైటీ సీఈఓ యూనియన్ నేత కాణాల దస్తగిరి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం న్యాయబద్ధమైన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సీఈఓ లు మహబూబ్ బేగ్, అక్తర్ హుస్సేన్, భాస్కర్, జనార్ధన్, అన్వర్ మరియు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఐకి సన్మానం

విశాలాంధ్ర - వెలుగోడు : మండలం సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ ఇటీవల పలు దొంగతనాలను తొందరగా చేదించడంతో ఎస్ఐ చేసిన కృషికి మెచ్చిన టీడీపీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానం చేసారు. గాంధీ నగర్ లో జరిగిన ఇంటి దొంగతనంను 24 గంటల్లో చేదించాడు. ద్వారకానగర్‌లో పొట్టేళ్లను దొంగిలించిన కేసులో కూడా దొంగలను తొందరగా పట్టుకున్నారు. బ్యాంక్‌లో నగను దొంగిలించిన స్టువర్ట్ పురం దొంగలను కూడా కేవలం నాలుగు రోజుల్లో పట్టుకున్నారు. ఎస్.ఐ కేసులను చేదించిన తీరును ఆత్మకూరు డీఎస్పీ రామాంజి నాయక్, ఆత్మకూరు రూరల్ సి. ఐ సురేష్ కుమార్ రెడ్డి ఎస్ ఐ ని ప్రసంశించారు. టిడిపి నాయకులు అబ్దుల్లా పురం రఘుస్వామి రెడ్డి, రామకృష్ణా రెడ్డి, వెలుగోడు బలుసా రాము , మోమిన్ రసూల్ తదితరులు ఎస్ఐకి శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర - రుద్రవరం : మండల కేంద్రంలోని పడమటి వీధికి చెందిన నరహరి అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. సోమవారం గ్రామస్తుల వివరాల మేరకు రుద్రవరంలోని పడమటి వీధి కాలనీకి చెందిన లక్ష్మీదేవి, నరసింహా దంపతుల కుమారుడైన నరహరి జీవితంపై విరక్తి చెంది కల్లాపు నీటిలో కలిపే సౌభాగ్య పొడరును కలుపుకొని తాగాడన్నారు. స్పృహ తప్పి పడిపోయిన నరహరిని గమనించిన బంధువులు అడుగగా సౌభాగ్య పొడర్‌ను తాగానని చెప్పాడన్నారు. వెంటనే బంధువులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వాహనంలో నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగిందన్నారు.

ఫిర్యాదులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 95 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందరరేగా ప్రజలిచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిరీ?త గడువులోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర - పగిదాల : పట్టణంలో విజిలెన్స్ ఏసీపీవో వెంకటరమణ, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి కాసిం వలి, ఆత్మకూరులోని పలు షాపులోపై అకస్మతుగా సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అతిథి హెూటల్‌పై తనిఖీ చేసినా ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులపై రూ.10వేలు జరిమానా విధించి, చికెన్ రోస్ట్ శాంపిల్ను లాబరేటరీకి పంపించనున్నట్లు తెలిపారు, అదేవిధంగా పట్టణంలోని బ్రదర్స్ బ్రేకరీ, ఎల్బి బేకరీపై దాడులు నిర్వహించి రసగుల్లా , క్రీమ్ కేక్ శాంపిల్ లను లాబరేటరీకి పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాముడు, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిన మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సీఐటీయూలో ఉన్న కొంత మంది కాంట్రాక్టర్ వర్కర్స్ కార్మికులు ఏఐటీయూసీలో చేరినట్లు మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం నంద్యాల కార్యాలయంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, కార్యదర్శి శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మురళీధర్ పాల్గొన్నారు. మెడికల్ కాంట్రాక్టర్ వర్కర్స్ కార్మికులు కొంతమంది సీఐటీయూలో నుండి ఏఐటీయూసీలో చేరారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలుగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు వాడుతున్న కాంట్రాక్టు కార్మికులను నిర్దాక్షిణంగా 50సంవత్సరాలు నిండిన వారిని తొలగించడం జరిగిందనీ, వారికి ఏఐటీయూసీ అండగా ఉంటుందన్నారు. వీరిని వెంటనే విధుల్లోకి తీసుకొని వీరితో సేవలు చేయించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రమణమ్మ, హరిప్రియ, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, రాజమ్మ సునీత సరస్వతి, వెంకటేశ్వరమ్మ, లక్ష్మీ నరసమ్మ, నాగేంద్రమ్మ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

కర్రా సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మాజీ ఎమ్మెల్యే కర్రా సుబ్బారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ఉచిత వైద్య చికిత్సలు అందించారు. పట్టణంలోని మానవత సేవా సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో శాంతి రామ్ హాస్పిటల్ వైద్యులు చికిత్సలు అందించారు. ఈ వైద్య శిబిరము నందు రెండు వందల మంది వివిధ వైద్య చికిత్సలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కర్రా సుబ్బారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కర్రా తేజ వర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంస్థ సభ్యులు కర్రా హర్షవర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ కోవెలకుంట్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కర్రా సుబ్బారెడ్డి 21వ వర్ధంతి డిసెంబర్ నెల 8వ తేదిన వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని,పేదలు, అభాగ్యులు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనేది ఈ సంస్థ ఉద్దేశమని తెలిపారు. ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ మానవతా సేవా సంస్థ ద్వారా ప్రజలకు ఎన్నో సేవలు అందజేస్తున్నామన్నారు. మాజీ సర్పంచ్ లాయర్ బాబు మాట్లాడుతూ కర్రా ఫౌండేషన్, మానవతా సేవా సంస్థల ద్వారా ప్రజలకు సేవ చేస్తున్న భాగ్యం మన పట్టణ, మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాంతిరాం హాస్పిటల్ క్యాంప్ ఆఫీసర్ ఆది, మానవతా సంస్థ ట్రెజరర్ కె.వి మల్లికార్జున రావు, సెక్రటరీ కె.రామ సుబ్బారెడ్డి, సభ్యులు జి.చెన్న కృష్ణారెడ్డి, ఎం శివ శంకర్ రెడ్డి. ఎల్ఐసి రామ సుబ్బారెడ్డి, గుద్దేటి వెంకట సుబ్బారెడ్డి, జి సహదేవ రెడ్డి, జి చంద్రశేఖర్ రెడ్డి, సంగం సుధాకర్ రెడ్డిలు పాల్గొన్నారు.

వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర - మిడుతూరు: బాల్యం నుంచే విద్యార్థులు వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని నంద్యాల జిల్లా వనరుల కేంద్రం డిడిఏ మద్దిలేటి అన్నారు. సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలల్లో భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుంచే వ్యవసాయంపై అవగాహన పెంచుకోవడంతోపాటు నేలను సంరక్షించుకోవాలని సూచించారు. ప్రస్తుతం నేల ఆరోగ్యము పెంచుకోవడానికి సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు విరివిరిగా వాడాలని తెలిపారు.భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు నేల కాలుష్యాన్ని నియంత్రించుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సోమన్న

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఎఐకెఎస్) జిల్లా విస్తృత సమావేశం ఇటీవల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా రెండవసారి జి.సోమన్న, సహాయ కార్యదర్శిగా భాస్కర్ తో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులను, 31 మందిని జిల్లా సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

విశాలాంధ్ర - సంజామల: నేడు సంజామల మండలం గిద్దలూరు గ్రామంలో పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ వారి సౌజన్యంతో ఉచిత పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేస్తున్నామని డాక్టర్ కృష్ణ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదకురానీ పశువులకు, గరకోష వ్యాధి కల పశువులకు చికిత్సలు చేసి చూడి పరీక్షలు, దూడలకు నట్టల నివారణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చుట్టుపక్కల పాడి రైతు సోదరులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కృష్ణ కుమార్ పిలుపునిచ్చారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన మాజీ రాయలసీమ ఐజి

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో రాయలసీమ మాజీ ఐజి మహమ్మద్ ఇక్బాల్ విద్యార్థిని విద్యార్థులకు 50 వేల విలువచేసే స్టడీ మెటీరియల్ మరియు ఆహుజా సౌండ్ సిస్టం

సోమవారం పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు గోవిందరాజు తెలిపారు. రానున్న పోటీ పరీక్షలతో పాటు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జనరల్ నాలెడ్జికి ఎంతగానో ఉపయోగపడే స్టడీ మెటీరియల్ ను మరియు హైస్కూల్లో నిర్వహించే పలు కళా సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే సౌండ్ సిస్టం అందజేయడం విద్యాదానంలో ఒక భాగమని ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు తెలిపారు. ఈ సందరరేగా మాజీ రాయలసీమ ఐజి మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో కష్టపడి చదవాలని సూచించారు. ఈ సందరరేగా మాజీ ఐజీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పట్టు శాలువ కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు.

రాష్ట్రస్థాయిలో శాంతినికేతన్ విద్యార్థులు విజయకేతనం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల, క్రాంతినగర్ నందు విద్యార్థులు రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ రాష్ట్ర స్థాయి పరీక్షలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పరీక్షలో 9వ తరగతి విద్యార్థి

ఎస్.హరి చరణ్ రాష్ట్రవ్యాప్తంగా 2వ ర్యాంక్, 8వ తరగతి విద్యార్థి కే.యజ్ఞచరణ్ రాష్ట్రస్థాయి 3వ ర్యాంక్, 7వ తరగతి విద్యార్థి ఎం. నరేంద్రరెడ్డి రాష్ట్ర స్థాయి 3వ ర్యాంక్ సాధించి పాఠశాల ఖ్యాతిని మరోసారి చాటారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ సుధాకర్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు గోల్డ్ మెడల్, మేమెంటో, అభినందన పత్రాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ వంటి ప్రతిష్ఠాత్మక రాష్ట్రస్థాయి పోటీల్లో హరిచరణ్, యజ్ఞ చరణ్, నరేంద్రరెడ్డి విజయం సాధించడం మా పాఠశాల బోధనా ప్రమాణాలు, గురువుల కృషి, విద్యార్థుల క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీలను లక్ష్యంగా పెట్టుకున్న ప్రతిభావంతులకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. అలాగే విద్యార్థులను సిద్ధం చేసిన ఐఐటి ఫౌండేషన్ టీచింగ్ స్టాఫ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. శాంతినికేతన్ పాఠశాల రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరిన్ని ప్రతిభలను వెలికితీసేందుకు కట్టుబడి ఉందని తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

గుంతల మయమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

విశాలాంధ్ర-పత్తికొండ: గుంతల మయమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆదోనికి వెళ్లే ప్రధాన రహదారిలో వీకే ఆదినారాయణ రెడ్డి కాలనీ ఎదురుగా గుంతల మయమైన రోడ్డుకు సీపీఐ నాయకులు శ్రమదానం చేపట్టి మట్టితో చదును చేశారు. ఈ సందర్భంగా పి.రామచంద్రయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత, పట్టణ ప్రధాన రహదారులన్నీ గుంతల మయమై, పూర్తిగా పాడైపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గుంతలు పడ్డ రహదారులను బాగు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బహుళ జాతి కంపెనీలకు మేలు చేసే విధంగా రహదారులను విస్తరణ చేస్తామని మాటలు చెబుతూ, గ్రామీణ ప్రాంత రోడ్ల దుస్థితిని ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని దెబ్బతిన్న రోడ్లను తక్షణమే బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్ద ఈరన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, శాఖా కార్యదర్శులు శంకర్, హనుమంతు, ప్రజా సంఘాల నాయకులు కాశీం, వెంకటరామిరెడ్డి, ఖాన్, మాదన్న, రాజప్ప, తదితరులు పాల్గొన్నారు.

నూతన విత్తనాలు, విద్యుత్ బిల్లులపై ఆందోళన

విశాలాంధ్ర - కర్నూలు : కేంద్ర ప్రభుత్వం ఈ శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న విత్తనాల బిల్లు ,విద్యుత్ బిల్లులను వ్యతిరేకిస్తున్నట్లు రైతుసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి రైతుసంఘం నాయకులు డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, రైతు సంఘాల నాయకులు బొల్లవరం వెంకటస్వామి, పోతుల శేఖర్‌లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చే విధంగా నూతన విత్తనాల బిల్లును నూతన విద్యుత్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఈ విత్తనాల బిల్లు తీసుకొని వస్తే రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు.ఈ కొత్త చట్టం వల్ల నాణ్యతలేని విత్తనాలు అమ్మితే రైతులు నష్టపరిహారం అడగడానికి వీలు లేదన్నారు. ఈ చట్టాలు పూర్తిగా సవరించాలి. ఈ చట్టాలు ఏ రాష్ట్రాన్ని సంప్రదించకుండానే విధంగా బిల్లులో పొందుపరచలాన్నారు. రైతులు నాణ్యతలేని విత్తనాల వల్ల నష్టపోతే 60 రోజుల్లోగా రైతుకు ఆ పొలంలో ఎంత పంట పండితే అంత నష్టపరిహారం విత్తనాల కంపెనీలు చెల్లించాలి అంతేకాక విత్తనాల కంపెనీలు తయారు చేసే విత్తనాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రభుత్వమే విక్రయించాలన్నారు. నూతన విద్యుత్ చట్టం తీసుకువస్తే ఉచిత విద్యుత్ రద్దు అవుతుంది అంతే అన్ని విద్యుత్ ఛార్జీలు భారీగా పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ నాయక్, బి రాముడు, డి హెచ్ పి ఎస్ నాయకులు మహేష్, రామచంద్రుడు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, యువకులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కర్నూలు జిల్లా అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా పిలుపునిచ్చారు. వాల్ యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో అనే నినాదంతో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్లను సోమవారం పోలీస్ స్పందన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హుస్సేన్ పీరా మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసులు పట్టుకునే మత్తు పదార్థాల రవాణా కేసుల్లో అధిక శాతం యువకులే పట్టుబడుతున్నారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు యువకుల ప్రవర్తన పైన తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆయన సూచించారు. ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో యువకుల్లో మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాల పైన అవగాహన కల్పించేందుకు పోస్టర్లు కరపత్రాలతో ప్రచారం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీరాములు, శ్రీనివాసులు మాట్లాడుతూ డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాల గురించి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విద్యార్థుల్లో యువకుల్లో అవగాహన కలిగించేందుకు జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామీణ ప్రాంతాల వరకు ప్రతి స్కూలు, కాలేజీ, వాడవాడలో మండలంలో, ప్రచారం నిర్వహించడంతోపాటు సెమినార్లు, ర్యాలీలు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీధర్, చాంద్ బాషా, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నగరనాయకులు చంటి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రజల శ్రేయస్సే ముఖ్యం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : గ్రామీణ ప్రజల శ్రేయస్సే ముఖ్యమని కర్నూలు జిల్లా పౌరసరఫరాల శాఖ ప్రత్యేక అధికారి శివరామ్ అన్నారు. సోమవారం మండలపరిధిలోని నన్నూరులో ,ప్రజలు గ్రామంలో ఉన్న 4రేషన్ షాపులు పాత గ్రామంలో ఉండటం వలన బంగ్లా కాలని, బైరెడ్డి కాలని, రాగమయారి కాలని వాసులు 2 కిలో మీటర్లు దూరం నడిచి ప్రతి నెల సరుకులు తెచ్చుకోవడం ఇబ్బందిగా మారిందని మరియు గ్రామానికి అదనంగా 2 రేషన్ షాపులు కేటాయించాలని ఎమ్మెల్యే గౌరు చరిత ఆదేశాల మేరకు టీడీపీ నాయకులు, ప్రజలు గత వారంలో ప్రజా పరిష్కార వేదిక ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నేడు జిల్లా పౌరసరఫరాల శాఖ ప్రత్యేక అధికారి శివరామ్ గ్రామంలో పర్యటించి ప్రజలను కలిసి విచారణ చేపట్టారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఓ మోహన్ టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు ,మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కటిక హుసేన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు యస్.షంషుద్దీన్, మొల్ల మాబు,నన్నూరి అయ్యన్న నూర్ అహ్మద్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర - పెద్దకడుబూరు : మండల పరిధిలోని మేకడోణ గ్రామంలో ముస్లింల స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల నాయకులు హుస్సేన్ బాషా మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 60శాతం ముస్లింలు ఉన్నారన్నారు. గతంలో స్మశాన వాటికకు 1.05 ఎకరాల స్థలం కేటాయించారన్నారు. ఇది ఇప్పటికే శవాల పూడికతో నిండిపోయిందని తెలిపారు. ఇప్పుడు పూడ్చానికి స్థలం లేక తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. స్థలం లేకపోవడంతో శవాలను ఇళ్ల మధ్యలో పూడ్చుతున్నారని, దీంతో పిల్లలు, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. కావున అధికారులు స్పందించి కొత్త స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాజా రియాజ్, మహబూబ్, గౌస్ పీరా, సమీర్, మహ్మద్, టిప్పు సుల్తాన్, రైతు సంఘం మండల సహాయ కార్యదర్శి దస్తగిరి పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి : సీపీఐ

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలో ఇళ్లు లేని అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రాజు డిమాండ్ చేశారు.సోమవారం పట్టణంలోని స్థానిక 5వ గ్రామ సచివాలయం వద్ద సీపీఐ నాయకులు,కార్యకర్తలతో కలిసి పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ పలుమార్లు సీపీఐ నాయకులు అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కోడుమూరు మండల తహశీల్దార్ ఎ.నాగరాజు, ఎంపీడీవో ఎస్.సి.రాముడులకు పేదలకు ఇళ్ల పట్టాలు జారీ చేసి, ఇళ్ల స్థలాలను కేటాయించి, ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మద్దూరు చిన్న రాముడు, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మందులు పంపిణీలో అలసత్వం

గంటలతరబడి క్యూ లైన్‌లో రోగులు

అసలు ఆమె ఫార్మసిస్టేనా..!

విశాలాంధ్ర -ఆలూరు : నియోజకవర్గ కేంద్రం ఆలూరులోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో మందుల పంపిణీ విభాగంలో సోమవారం తీవ్ర అవ్యవస్థ చోటుచేసుకుంది. ఔషధాల పంపిణీ బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ మహిళా ఫార్మసిస్టు అలసత్వం కారణంగా రోగులు గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ వైద్యులు రాసిచ్చిన ప్రిస్క్రిప్షన్‌ను తీసుకుని మందులు పొందడానికి వచ్చిన రోగులకు ఆమె ఒక్కో మందును వెతికిపెట్టడానికి నిమిషం 10నిమిషాల వరకు సమయం తీసుకోవడం రోగుల అసహనానికి కారణమైంది. ఇప్పటికే అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులు ఎక్కువసేపు క్యూలో నిలబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఫార్మసిస్టు ప్రవర్తనపై రోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఆమెకు డాక్టర్లు రాసే ప్రిస్క్రిప్షన్ అర్థం అవుతుందా. లేక ఫార్మసిస్టుగా పని చేసే అర్హత ఉందా లేదా అంటూ రోగులు ప్రశ్నించారు. మందుల పంపిణీ విధానం గురించి ఆమెకు అవగాహన ఉందా లేదా అన్న అనుమానాలు వ్యక్తం చేశారు. సంబంధిత ఫార్మాసిస్టు నిర్లక్ష్య వైఖరి కారణంగా రోగులు పడిన ఇబ్బందులను ఊహించలేమని, ఇలాంటి వ్యవహార శైలిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించలేమని రోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు, సిబ్బంది తీరుతెన్నులు మెరుగుపడాల్సిన అవసరం ఉన్నదని పలువురు రోగులు అభిప్రాయపడ్డారు. ఫార్మాసిస్టు విధుల్లో అలసత్వం చూపిన విషయాన్ని ఉన్నతాధికారులు వెంటనే విచారించి, తగిన చర్యలు తీసుకోవాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు. రోగులు ప్రతిరోజూ అధిక సంఖ్యలో ఆసుపత్రికి వస్తుంటే, మందుల పంపిణీలో ఇలాంటి నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని వారు పేర్కొన్నారు.

అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పీజీఆర్ఎస్ అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ ద్వారా అర్జీలను మరింత సమర్థవంతంగా పరిష్కరించేందుకు నోడల్ అధికారులను నియమించడం జరుగుతోందన్నారు. ప్రీ-ఆడిటింగ్ బృందాల ద్వారా అర్జీల పరిష్కారం లో నాణ్యతను పెంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు చూసి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంప్రాపర్ రిడ్రెసెల్ ఉండకూడదని, ప్రజలు సంతృప్తి చెందే విధంగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుతో సంబంధిత అధికారి నేరుగా మాట్లాడి, స్పష్టమైన ఎండార్స్‌మెంట్ ఇవ్వడం తప్పనిసరి అని తెలిపారు. రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలకు సంబంధించిన అర్జీలు అత్యధికంగా వస్తున్నందున, ఈ శాఖలు వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల స్థాయి అధికారులు అర్జీలకు సంబంధించి ఎండార్స్‌మెంట్ సక్రమంగా ఇవ్వడం లేదని, స్పష్టంగా, తర్కబద్ధంగా ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ వార్తాపత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై సంబంధిత శాఖల అధికారులు వేగంగా స్పందించి నివేదికను పంపించాలని ఆదేశించారు. వీధి కుక్కలు, పందుల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని హాస్టళ్లను ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతను తనిఖీ చేసి, తనిఖీ ఫోటోలను అధికారుల గ్రూప్ లో అప్లోడ్ చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. డిఆర్‌ఓ వెంకట నారాయణమ్మ, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కర్నూలు: ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కర్నూలు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సోమవారం సీఆర్ భవన్‌లో సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నవీన్ కుమార్, జిల్లా కార్యదర్శిగా టి.భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సునీత రాణి, కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు, బిల్ రీడర్లు సమస్యల పరిష్కారానికి బలమైన సంఘటిత పోరాటాలు సరైనా మార్గమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్5 రాష్ట్ర అధ్యక్షుడు కె.వల్లికార్జునరెడ్డి, డిస్కం యూనియన్ అధ్యక్షుడు సురేష్ బాబు, కార్యదర్శి ఆయుమని, డిస్కం ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, రాష్ట్ర నాయకులు టి.కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ నూతన కార్యవర్గం

విశాలాంధ్ర - కర్నూలు : ఏపీఎస్ఆర్టీసీ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కర్నూల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. సోమవారం ఏఐటీయూసీ అనుబంధమైన యూనియన్ జిల్లా అధ్యక్షులుగా అరుణ్ పాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.కృష్ణ జిల్లా సెక్రటరీ ఎస్.నవీద్ ఎన్నికయ్యారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ రామా, పబ్లిక్ సెక్రటరీగా దొరబాబు, ఆర్గనైజేషన్ సెక్రటరీగా దేవదానం, కోశాధికారి తిరుపాలు, జిల్లా మెయింటెనెన్స్ మెంబర్ వెంకటేష్ ,జిల్లాలో ఉన్న డిపో అధ్యక్షులు, సెక్రెటరీ, ట్రెజరర్ పూర్తిస్థాయిలో డిపో కమిటీ లు ఎన్నికయ్యారు. ఎంప్లాయిస్ యూనియన్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఏపీ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్మిగనూరు డిపో ప్రెసిడెంట్ గౌస్,ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మున్వర్ బాషా, అవుట్ సోర్సింగ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు, వై.రాజు, విజయ్ ఆధ్వర్యంలో ఎన్నిక జరిగింది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలను ఇవ్వాలి

విశాలాంధ్ర-పత్తికొండ: ఉపాధి హామీ కూలీలకు పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గ అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి యు. కారుమంచి డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎంపీడీవో కవిత, ఏపీవో వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పని చేసిన కూలీలకు జూలై నెల నుంచి పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలన్నారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించి, కనీస వేతనం రోజుకి వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్ద ఈరన్న, నెట్టికంటయ్య, గిడ్డయ్య గౌడ్, నాయకులు జోహార పురం కాశి, నరసింహులు,మాదన్న,పెద్దయ్య, హనుమంతు, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

అట్టేకల్ గ్రామంలో.. 45 ఏళ్లకే పింఛను..!

- తప్పుడు ఆధార్ వివరాలతో పింఛను జారీ
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం
- ఫిర్యాదులు చేసినా స్పందన లేదని ఆరోపణలు

విశాలాంధ్ర - ఆలూరు : ఆస్పరి మండలం, అట్టేకల్ గ్రామంలో వృద్ధాప్య పింఛను మంజూరులో పెద్ద ఎత్తున అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. గ్రామానికి చెందిన కె.వీరేష్ అనే వ్యక్తి తన అసలు వయసు 45 సంవత్సరాలే ఉన్నప్పటికీ, ఆధార్ కార్డులో పుట్టిన తేదీని తారుమారు చేసి వృద్ధాప్య పింఛను పొందుతున్నాడని గ్రామస్తులు ఘాటుగా ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజల వివరాల ప్రకారం ఈ అక్రమ పింఛను మంజూరుపై కొద్ది నెలల క్రితమే ఎంపీడీవో కార్యాలయంలోని అధికారికి ఫిర్యాదు చేసినా, అధికారులు ఏ చర్యలు తీసుకోకపోవడమే కాకుండా గత మూడు నెలలుగా వీరేష్‌కు పింఛను కొనసాగించడం స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన వృద్ధులకు వెళ్లాల్సిన పింఛను, అర్హతలేని వ్యక్తులకు జారీ కావడం తీవ్రమైన లోపం. అధికారులు ఫిర్యాదులు చేసినా కనీస విచారణ కూడా చేయకపోవడం పథకాల విశ్వసనీయతను దెబ్బతీస్తోంది అని గ్రామ ప్రజలు మండిపడ్డారు. ఈ ఘటనపై గ్రామ ప్రజలు ఎంపీడీవో కార్యాలయం, పంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యంపై తక్షణ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే అట్టేకల్ గ్రామంలో అక్రమంగా పింఛను పొందుతున్న వారిపై సమగ్ర పరిశీలన చేసి, అర్హతలేని లబ్ధిదారులను వెంటనే జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

వివరణ : ఎంపీడీవో గీతావాణిని వివరణ కోరగా ఆరోగ్యం బాగాలేదు. రేపు సిబ్బందిని అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్న తర్వాత వివరణ ఇస్తాను అని తెలిపారు.

రైతుల సమస్యలపై నిరసన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - చిప్పగిరి: ఈనెల 10న ఆలూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన ఆస్పరి చౌరస్తానందు రైతుల సమస్యలపై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. సోమవారం చిప్పగిరిలో సీపీఐ మండల కార్యదర్శి రంగన్న ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులు సాగుచేసిన పత్తి , ఉల్లి, టమోటా, వేరుశనగ, ఆముదము ,జొన్న , కంది పంటలతో వివిధ పంటలు సాగు చేశారు. అధిక వర్షాలు తుఫాన్లు కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ఉల్లి టమోటా పంటలు కోసేవారు లేక పొలాలలోనే వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడిందని దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారన్నారు. అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒక ఈనెల 10న తలపెట్టిన రైతుల సమస్యలను పరిష్కారం కోరుతూ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో చెరువు రాముడు, సిద్దప్ప తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర - కోడుమూరు : పట్టణంలోని జెడ్పీ బాలుర,బాలికల పాఠశాలల ప్రహరీకి ఆనుకొని ఏర్పడ్డ అక్రమ బంకులను తొలగించాలని, ఏపీ మోడల్ స్కూల్‌కు రోడ్డు నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు సునయన ఆడిటోరియంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు కలెక్టర్ ఏ.సిరికి వినతిపత్రం అందజేసి, విద్యార్థుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఈ సమస్యలపై స్పందిస్తూ,తక్షణమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్.అల్తాఫ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదుకు సత్వరమే పరిష్కారం చూపాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్వీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 28 అర్జీలు రాగా, వాటిని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ అర్జీదారులకు హామీనిచ్చారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లా ఉద్యమాలపై సీఎంకు నివేదిక

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని జరుగుతున్న ఉద్యమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదించినట్లు ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎమ్మెల్సీ బీటీ.నాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా ఆదోనిని కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ జరుగుతున్న ఉద్యమాలు, దీక్షలు, వివిధ సంఘాలు చేపట్టిన పోరాటాల వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఆదోనికి జిల్లా అయ్యే పూర్తి అర్హతలు ఉన్నాయని, ప్రజా అభ్యర్థనలను, భౌగోళిక-పరిపాలనా అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఆదోనిని కొత్త జిల్లాగా ప్రకటించాలని ముఖ్యమంత్రిని అభ్యర్థించడం జరిగిందని తెలిపారు.

భారీగా టీడీపీలో చేరికలు

విశాలాంధ్ర - సి.బెళగల్ : కేడీసీసీ చైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా టీడీపీలో చేరారు. మండల పరిధిలోని మారందొడ్డి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు దాదాపు 250మంది టీడీపీలోకి సోమవారం చేరారు. నియోజకవర్గంలో డి.విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపీలోకి చేరిన మాజీ సర్పంచ్ రుక్మాంగద, సుమారు 250 మంది కార్యకర్తలను విష్ణువర్ధన్ రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వార్డ్ మెంబర్ ఉప్పర సోమన్న, ఎల్లన్న, ఏసోబ్, పాల్, బజేస్, సుభాన్ రంగన్న, సుంకన్న, సోమన్న ,మొదల గుడారు పార్టీలో చేరారు.

నూతన తహసీల్దార్‌గా కె.శ్రీనివాసులు

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : ఎమ్మిగనూరు మండల నూతన తహసీల్దార్‌గా కె.శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో బాధ్యతలు నిర్వహించిన శేషఫణి ప్రమోషన్ మీద వెళ్లడంతో ఆయన స్థానంలో కె.శ్రీనివాసులు నియమితులు అయ్యారు. ఈయన గతంలో నందవరంలో పనిచేసి ఇక్కడికి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమను కలవచ్చని ప్రజలకు సూచించారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.

సిఐఎన్ నెం.: U65922MH2005PLC272501

స్వాధీన ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు -2002 యొక్క రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు, రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఈ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ప్రత్యేకించి రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సదరు నిబంధనలలోని రూల్ 8 తో చదవబడే సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ దిగువ సంతకందారు ఈ క్రింద వివరించిన ఆస్తిని ఈ క్రింద పేర్కొన్న తేదీన స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలు అయినా వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సురక్షిత ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) నిబంధనలపై రుణగ్రహీతల దృష్టిని ఆకర్షించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎకౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం రూ.	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీన రకం & తేదీ
1	పద్మావతి అన్నెం, పి. చిన్న భూషణ్, కృష్ణా వేణం, HL0000000175311	18-జూలై-25 09- జూలై-25 నాటికి రూ.1582985	కర్నూలు జిల్లా, కోడుమూరు సబ్-రిజిష్ట్రేషన్ జిల్లా, కోడుమూరు మండలం మరియు గ్రామం, వార్డ్ నెం.2, సర్వేనం.40లో పైభాగం 120.9 చదరపు గజాలు (93.9 చదరపు మీటర్లు) మరియు 27 చదరపు గజాలు) విస్తీర్ణంతో ఇంటి స్థలంలో నిర్మించిన ఇంటి భాగం... [illegible]	భౌతిక స్వాధీనం స్వాధీన తేదీ: 03-డిసెంబర్-2025
2	కాలేషావలి మున్నావుల్లలు, గుల్జార్ ఫిర్దూస్, LP0000000160430	13-ఆగస్టు-25 11- ఆగస్టు-25 నాటికి రూ.772919	నంద్యాల జిల్లా, ఆత్మకూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆత్మకూర్ సబ్-రిజిస్ట్రేషన్, ... సర్వే నెం.3-52/1, 1944 ... [illegible]	భౌతిక స్వాధీనం స్వాధీన తేదీ: 04-డిసెంబర్-2025

తేదీ: 09.12.2025
ప్రదేశం: కర్నూలు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

కాపు భవనానికి భూమి పూజ : మంత్రి టీజీ భరత్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : స్థానిక డాక్టర్స్ కాలనీలో 50 సెంట్ల స్థలంలో నిర్మించనున్న కాపు భవనానికి రాష్ట్ర పరిశ్రమల శాఖామాత్యులు టిజి భరత్ సోమవారం భూమి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో అర్ధాంతరంగా ఆగిపోయిన కాపు భవన్ నిర్మాణానికి తన స్వంత నిధులు కోటిన్నర రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. ఇంకా అవసరమైన నిధులు ప్రభుత్వం నుండి తెప్పించి నిర్మాణం పూర్తి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కాపు భవన్ పాత ప్లాన్ లో పార్కింగ్ లేకుండా మూడు అంతస్తులలో నిర్మాణం జరిగేలాగా ఉండటం వలన భవిష్యత్తులో పార్కింగ్ సమస్య వచ్చే అవకాశం ఉందని, గ్రౌండ్ ఫ్లోర్ పార్కింగ్ కు మరియు పై అంతస్థులలో భోజనశాల, ఫంక్షన్ హాల్, గదులు నిర్మించి,ఒక సంవత్సరంలోపు పూర్తి చేసి కర్నూలు నగర బలిజ సంఘీయులకు బహుమతిగా అందజేస్తానని అన్నారు. ఎన్నికల ముందు సమయంలో తనకు బలిజ వారు పూర్తిస్థాయిలో అండగా నిలబడ్డారని వారి రుణం తీర్చుకోవడం తన బాధ్యత అని భవిష్యత్తులో వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా

కన్వీనర్ చింతా సురేష్ బాబు, కర్నూలు నగర బలిజ సంఘం గౌరవాధ్యక్షులు ప్రతి ఓబులయ్య, రామస్వామి, అధ్యక్షులు లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి రవికుమార్, ప్రధాన సలహాదారుడు సోమశేఖర్, ఉపాధ్యక్షులు ఈశ్వర్ కుమార్, సహదేవుడు, ప్రకాశ్ బాబు, రామిరెడ్డి, సంఘం పెద్దలు డాక్టర్ కుల్లాయప్ప, లక్ష్మీనారాయణ, మహీపతిరావు, కిరణ్మయి, సుజాత, బ్రాహ్మణి మొదలగువారు పాల్గొన్నారు. అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు కలసి మంత్రికి కృతజ్ఞతాపూర్వకంగా శాలువా మరియు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

బాలల సంక్షేమం - విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : బాలల సంక్షేమం - విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేస్తున్నాం అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ మంగళవారం పెద్దపాడు లో దామోదరం సంజీవయ్య బాల సదనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వసతి గృహ అధ్యాపకులు చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా బాల్యవివాహాల నివారణ అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చైర్‌పర్సన్ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పేర్కొన్నారు. తదనంతరం వసతి గృహంలోని డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, విద్యార్థుల పడక గదులను పరిశీలించి అందిస్తున్న సదుపాయాలపై సమగ్రంగా ఆరాతీశారు. విద్యార్థులతో ప

మాట్లాడి, ప్రభుత్వం అందిస్తున్న వసతులు, భోజనం, చదువు, పాఠశాల వాతావరణం వంటి అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, బాల సదనాల్లో విద్యతో పాటు బాలల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు.. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి అవగాహన కల్పిస్తూ,పిల్లలు బయటి ప్రపంచంలో ఎలా మెలగాల, అత్యవసర పరిస్థితుల్లో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి అని అవగాహన కల్పించడం జరుగుతోందని తెలిపారు. బాల సదనం లో వసతుల కల్పన కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని,పిల్లలు బాగా చదువుకోవాలని, ధైర్యంగా జీవించాలని ఆమె సూచించారు. వసతి గృహ నిర్వహణపై సంబంధిత అధికారులకు తగు సూచనలు చేస్తూ, పిల్లల శ్రేయస్సును ప్రాధాన్యంగా తీసుకుని, బాగా చూసుకోవాలని ఆమె సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, బాల సదనంలో 48 మంది పిల్లలు ఉన్నారని, వీరికి మెరుగైన వసతులను కల్పించాల్సిన అవసరం ఉందని, వీటిని కల్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు..బాల్య వివాహాలు చేయకూడదని, ఈ మేరకు తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు..సమాజంలో ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా జీవించేలా ఆడపిల్లలకు చైతన్యం తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ రీజనల్ డైరెక్టర్ రోహిణి, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతికి సహకారం అభినందనీయం

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగర ప్రగతికి ప్రధాన ఆదాయ వనరు అయిన ఆస్తి పన్నులను చెల్లిస్తున్న వాణిజ్య సముదాయాల యజమానుల సహకారం అభినందనీయమని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం మూడు వాణిజ్య దుకాణాల నుండి వచ్చిన రూ.10,64,111 విలువైన చెక్కులను రెవెన్యూ విభాగ సిబ్బంది కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని, ప్రతీ పౌరుడు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్‌ఓ జునైద్, ఆర్‌ఐలు రాజు, భార్గవ్, సుహైద్, తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర -వెల్దుర్తి: రేషన్ బియ సప్లై నుండి ప్రభుత్వం నిర్ణయించిన లారీలలో బియ్యం తరలించకుండా ఇష్టరాజ్యంగా ట్రాక్టర్లతో తరలిస్తుంటే అధికారులకు తెలిపిన పట్టించుకోని అధికారులపై చర్యలు తీసుకోవాలి. కర్నూలు జిల్లా స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సిరికు మండల కార్యదర్శి సిపిఐ టి.కృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ బుక్కాపురం, లింగాలపల్లె, గ్రామంలో ఇసానేటీ కంపెనీకి సిలిక మైనింగ్ కొరకు రైతుల అభిప్రాయ సేకరణ సరియైన పద్ధతిలో చేయకుండా భూమి ఇవ్వాలని రైతులకు నష్టపరిచే విధానాలను ప్రభుత్వం తలపెడుతుంది, వాటిని వెంటనే రద్దు చెయ్యాలన్నారు. ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వెల్దుర్తి పట్టణ కేంద్రంలో వినియోగదారుల నుండి ఇష్టరాజ్యంగా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. గ్యాస్ ప్రమాదంలో గాయపడిన, మరణించిన, వారికి నష్టపరిహారం చెల్లించలేమంటున్నారు. మండలంలో జరిగే అవినీతిని మండల అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు అలాంటి అధికారులపై జిల్లా ఉన్నతాధి కారుల చర్యలు తీసుకోవాలని సీపీఐ బృందం డిమాండ్ చేశారు.సమస్యలను పరిష్కరించలేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి టి.కృష్ణ,పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు డి.రాజు, బుక్కాపురం ,లింగాలపల్లె, రైతులు సుబ్బ రెడ్డి, ఎల్లారెడ్డి,మారెన్న.తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లాగా ప్రకటించాలి : సీపీఐ

విశాలాంధ్ర - మంత్రాలయం : నియోజకవర్గ కేంద్రమైన వగరూరు గ్రామంలో సీపీఐ బృందం సచివాలయం వరకు ఆదోని జిల్లా కావాలని పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి డి.విజయభాస్కర్ యాదవ్ మాట్లాడుతూ వలసలు నివారించడంలో అధికారులు గోరంగా విఫలమయ్యారని అలాగే ఆర్డీఎస్‌కు నిధులను తక్షణమే విడుదల చేయాలని ఆదోని జిల్లాగా ఏర్పడితే ఎమ్మిగనూరు మంత్రాలయం అలాగే చుట్టుపక్కల పల్లెలల్లో వలసలు నివారించే ఇక్కడే పరిశ్రమలు ఏర్పడితే. అందరికీ ఉపాధి కలుగుతుందని కావున పీఎం సీఎంలు ఆదోని జిల్లా ప్రకటించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ణా యకు అనీఫ్ నరసప్ప నిజాము నరసింహులు మహమ్మద్ తదితరులు ఉన్నారు.

ఐఎంఏ అధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో క్రిస్టియన్ వైద్యుల నిర్వహణలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ కెఆపివీ రాజశేఖర్, సభ్యులు డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిషోర్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ గౌరవ అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ రూఫస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ మోనాలిసా వాద్య సంగీత బృందం సహకారంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతలను అలరించాయి. కర్నూలుకు చెందిన ప్రముఖ యూరాలజీ వైద్యులు డాక్టర్ ఆంధ్రూస్ జేసుదాస్ ప్రధాన వక్తగా పాల్గొని క్రిస్మస్ పర్వదిన సందేశాన్ని అందించారు. ఆంధ్రూస్ జేసుదాస్ మాట్లాడుతూ మానవ లోకాన్ని రక్షించడానికి ఏసుక్రీస్తు వచ్చారని, మానవాళిని కాపాడడం కోసం సిలువ వేయబడి రక్తం చిందించారని, ప్రతి ఒక్కరూ ఒకరికొకరు సహాయపడే గుణం అలవర్చుకోవాలని అన్నారు. ఫిరోజ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ రాజశేఖర్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, అన్ని మతాలను పరస్పరం గౌరవించడం అవసరమన్నారు. తమ తండ్రి, మంత్రి ఫరూక్ నంద్యాలలో మతసామరస్యం నెలకొల్పడంలో కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రాజశేఖర్, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ వసుధ, డాక్టర్ మాధవి ప్రసంగించారు. వేడుకలలో ముగింపుగా అతిథులు, ఆహుతులు కొవ్వొత్తులు వెలిగించి, క్రిస్మస్ గీతాల నేపథ్యంలో క్యాండిల్ లైట్ సర్వీస్ నిర్వహించారు.

ఉద్యోగ సమస్యలపై నిరవధిక పోరాటం

విశాలాంధ్ర - ఆలూరు : ఆలూరు నియోజవర్గంలోని వివిధ మండలాల్లో కేడిసిసి బ్యాంక్ కు చెందిన సహకార సంఘాల పి ఎ సి ఎస్, సి ఈ ఓ లు సిబ్బంది డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం విధులు బహిష్కరించి. ఆలూరు కేడీసీసీ బ్యాంక్ ముందు నిరసనకు దిగారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ నాయకులు కూడా సంఘీభావం ప్రకటిస్తూ మద్దతు తెలిపారు. సిబ్బంది చేపట్టిన ఈ నిరసన స్థానికంగా పెద్దఎత్తున చర్చనీయాంశమైంది. కో-ఆపరేటివ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ మాట్లాడుతూ, డిఎల్ఎస్ఎఫ్, ద్వారా నిరవధికంగా జీతభత్యాలు విడుదల చేయాలని, అలాగే రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. సహకార రంగంలో ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తూ కూడా ఉద్యోగ భద్రత లభించడం లేదని, సరైన వేతనాలు అందక కుటుంబాలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాయని వారు బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో చింతకుంట సీఈవో వీరస్వామి, ఆలూరు సీఈవో వెంకటరెడ్డి, చెప్పేగిరి సీఈఓ హరికృష్ణ, హెలగుంద సీఈఓ నీలకంఠ, రామదుర్గం సీఈవో వెంకటేష్, ఆస్పరి సీఈవో నరసింహుడు, ఆ బ్యాంకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - కల్లూరు : జిల్లా న్యాయ సేవా సదన్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి/జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మునిసిపల్, సచివాలయం అధికారులతో డిసెంబర్ 13న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో ఉన్న సివిల్ కేసులు, భూ సేకరణ కేసులు, టాక్స్ కేసులు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ప్రతి రోజు ఉమ్మడి కర్నూలు,నంద్యాలలో గల కోర్టుల నందు ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ జరుగుచున్నాయని ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కక్షి దారులు తమ కేసులను ఈ ప్రీ సిట్టింగ్ లోక్ అదాలత్‌లలో రాజీపూర్వకంగా పరిష్కరించుకోగలరని కోరారు. మున్సిపల్ అధికారులు సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఓర్వకల్ తాసిల్దార్ విద్యాసాగర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల కమిటీ నాయకులు బి.నాగన్న రామకృష్ణ, రవికుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా బి.నాగన్న మాట్లాడుతూ మండలంలోని భూములను ఏపీఐఐసీ సంస్థకు బదలాయించి అనేక సంవత్సరాలు అవుతున్నా నేటికీ వెనకబడిన తరగతికి చెందిన రైతుల భూములకు నష్టపరిహారం రాక నానా అవస్థలు పడుతూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఆవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో పలుకుబడి కలిగిన కొంతమంది మాట విని ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటూ కోర్టుకు వేశామంటూ మాయమాటలు చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారిగా రైతుల బాధలను గమనించి వారి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

మోడి సుపరిపాలన ..

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్ : అటల్ మోడి సుపరిపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణం కాలనీలోని బిజెపి అసెంబ్లీ కార్యలయంలో బిజెపి ముక్య నాయకులకు, ఎమ్మిగనూరు అసెంబ్లీకి సంబందించిన అన్ని మండలాల అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులతో రజక రాష్ట్ర పెడరేషన్ చైర్మన్ సావిత్రి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేడమ్ మట్లాడుతూ 12వ తారికున కర్నూలులో జరిగే కార్యక్రమానికి ఎమ్మిగనూరు అసెంబ్లీ నుండి పెద్దసంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని కోరారు. ఎమ్మిగనూరు అసెంబ్లీలో బిజెపి కార్యకర్తలకు చాలా సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి మాకు ఒక కన్వినర్, కోకన్వీనర్ పదవులకోసం అధిష్టానానికి సిఫారసు చెయ్యమని కొంతమంది కార్యకర్తలు కొరగా ప్రస్తుతం కన్వినర్, కోకన్వీనర్ పదవులు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా లేవని గతంలోనే ఈ పదవులను బిజెపి అదిష్టానం రద్దుచేసిందని తెలిపారు. జిల్లాకార్యదర్శి దయాసాగర్, బిజెపి నేత గురురాజ్ దేశాయ్, బిజెపి సినియర్ నాయకులు వెంకట శర్మ, నందవరం మండలాధ్యక్షులు రాజశెఖర్ స్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - కోడుమూరు : చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం

వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘ అధ్యక్షులు బుగుడే మాధవస్వామి డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం ఆయన కోడుమూరు మండల అభివృద్ధి అధికారి ఎసి రాముడుకు చేనేత కార్మిక సంఘ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బుగుడే మాధవస్వామి మాట్లాడుతూ ప్రభుత్వంవైపు నుంచి చేనేత రంగ అభివృద్ధికి ఎలాంటి సహాయ, సహకారాలు అందడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మూడేళ్లుగా చేనేత కార్మికుల పెన్షన్లు,వితంతు పెన్షన్లు నిలిచిపోయాయని ఆయన తెలిపారు.జిల్లా చేనేత కార్మిక సంఘ నాయకులు కర్రే శ్రీరాములు,ఎస్ మహబూబ్ బాషా,సుకన్య, జయమ్మ, సాయి శ్రీరాములు,సాయి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధికి పెద్దపీట

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరాభివృద్ధికి పెద్దపీట వేసినట్లు నగరపాలక సంస్థ స్థాయి సంఘం చైర్మన్, మేయర్ బి.వై. రామయ్య అన్నారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. 22 అంశాలకు ప్రవేశపెట్టగా 4 తీర్మానాలకు ఆమోదం తెలిపి, 18 అంశాలను వాయిదా వేశారు. సమావేశంలో కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు షేక్ అహ్మద్, సాంబశివరావు, మునెమ్మ, నారాయణ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నా

విశాలాంధ్ర -చిప్పగిరి: సహకార సంఘం నందు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం కోరుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు సొసైటీ నందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని బెల్డోన సహకార పరపతి సంఘం సీఈవో హరికృష్ణ తెలిపారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్య వేదిక ఆదేశాల మేరకు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలంటూ నియోజకవర్గంలోనే సొసైటీ సీఈఓ లందరూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సహకార సంఘం ఉద్యోగులకు పదవి విరమణ వయసు 62సంవత్సరాలకు పెంచాలన్నారు. 2019లో సహకార సంఘాల ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రూ.5లక్షలకు తగ్గకుండా ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. వీటితోపాటు వివిధ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవోలు వీరస్వామి, వెంకట్ రెడ్డి, నీలకంఠ, నరసింహుడు, వెంకటేష్ తో పాటు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోనగర్ నిర్మాణం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని పట్టణంలో ఆటోనగర్ నిర్మాణం

ఏర్పాటు చేసి మెకానిక్ వృత్తిదారులకు న్యాయం చేయాలని మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గిడ్డ ఫక్రుద్దీన్ పలువురు మైనార్టీ నాయకులతో కలిసి మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుదుని కలిసి విన్నవించారు. అత్యంత ప్రాచీనమైన మున్సిపాలిటీ, వ్యాపార రంగాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఆదోని డివిజన్ కేంద్రాన్ని జిల్లాగా ఏర్పాటు చేసి ప్రజల పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరినట్లు గిడ్డ ఫక్రుద్దీన్ మీడియాకు తెలిపారు. సుదీర్ఘ కాలం 15 ఏలుగా ఆటోనగర్ లేక వర్క్ షాప్ కార్మికులు నాన్న ఆవస్తులు పడుతున్నారన్నారు. మోటర్ ఫీల్డ్ వృత్తిదారులు టౌన్ ప్లానింగ్ కారణంగా ఇబ్బందులకు గురవుతున్నారని విన్నవించారు. ఆటో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ముఖ్యమంత్రిని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైనార్టీ నాయకులు తీసుకువెళ్లిన సమస్యలను ఓపికతో సహనంతో వింటూ న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆటోనగర్ కార్మికులు బషీర్ అహ్మద్ గౌస్ బాషా జామియా, ఎంహెచ్పిఎస్ పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ అహ్మద్, జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

ఆదోని జిల్లాను ప్రకటించాలి : జేఏసీ

విశాలాంధ్ర - ఆలూరు : ఆదోని పట్టణంలో జిల్లా హెూదా కావాలని డిమాండ్ చేస్తూ జేఏసీ సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో జేఏసీ నాయకులు కాక భూపేష్, కత్తి రామాంజనేయులు నేతృత్వంలో స్థానిక సిఐ శివశంకర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. జేఏసీ నేతలు భూపేష్, రామాంజనేయులు మాట్లాడుతూ ఆలూరు ఆదోని పత్తికొండ ఎమ్మిగనూరు మంత్రాలయం కలిపి ఆదోని జిల్లాగా ప్రకటించాలన్న ప్రజల న్యాయమైన డిమాండ్ సాధించడానికి శాంతియుతంగా పోరాటం చేస్తున్నామని, దీక్షలు సాఫీగా సాగేందుకు పోలీసుల సహకారం అవసరమని తెలిపారు. ప్రజల ఆశయాల సాధన కోసం అన్ని వర్గాల సహకారం కావాలని కోరారు. నిరాహార దీక్ష స్థలంలో జేఏసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రంగస్వామి, వాల్మీకి గోపాల్ నాయుడు, పూల రామాంజనేయులు, ఉగాది రాము, రాఘవేంద్ర స్వామి, బంగారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

10న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - కల్లూరు : క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని కేవీఆర్ మహిళా కళాశాల నందు ఈ నెల 10 న త్రోప్స్ టెక్ కెరీర్ సొల్యూషన్స్ కంపెనీ వారు గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ పోస్టుకు గాను జాబ్ డ్రైవ్ నిర్వహించుచున్నారని రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ లో పాల్గొనుటకు బిఎస్సి (కంప్యూటర్ సైన్స్ /ఐటి) 2024, 2025లో పూర్తి చేసిన, 2026లో పాస్ కాబోతున్న విద్యార్థులు అర్హులు అని ,ఆసక్తి గల బిఎస్సి (కంప్యూటర్ సైన్స్/ఐటి)పూర్తి చేసిన, ఫైనల్ ఇయర్‌లో చదువుతున్న విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.జి.శ్రీనివాస్, కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కే.వెంకట రెడ్డి, జేకేసీ సమన్వయ కర్త డా.ఎస్ మహబూబ్ బాషా తెలియజేశారు.

పరీక్షకు 43 మంది గైర్హాజరయ్యారు

విశాలాంధ్ర - కల్లూరు : రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో నిర్వహిస్తున్న డిగ్రీ పరీక్షలో 43 మంది గైర్హాజరయ్యారు. ఒకరు డి బార్ అయినట్లు ఎగ్జామినేషన్ డాక్టర్ సి.వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలకు 385 విద్యార్థి విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 342 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని వారు తెలిపారు. పరీక్షలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

బీసీ రాజారెడ్డిని కలిసిన ఆర్టీసీ డిపో నూతన మేనేజర్

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డిని కార్యాలయంలో సోమవారం ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు. బనగానపల్లె ఆర్టిసి డిపో మేనేజర్‌గా శశిభూషణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు బస్సులు అందుబాటులో ఉండేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు

అయ్యప్ప 46వ మండల విళక్కు దీపోత్సవం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : శ్రీ స్వామి అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నంద్యాలలో నిర్వహించిన 46వ మండల దీక్షా శిబిరం, పడిపూజ కార్యక్రమం సోమవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొనీ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష కేవలం భక్తి మార్గానికే పరిమితం కాదని, దీక్షలో ఉన్న ప్రతి అయ్యప్ప మాలధారణ భక్తుడు సామాజిక సేవకు ప్రతీకగా నిలుస్తారని కొనియాడారు. "స్వామి సన్నిధానంలో కుల, మత, వర్గ విభేదాలు మరుగునపడి, మానవత్వం, సమభావం, సేవాభావం అనే మహత్తర సందేశం ప్రపంచానికి అందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూజారి గోపిస్వామి, గంగిశెట్టి శ్రీధర్, నాగరాజు, లక్ష్మయ్య గురుస్వామి, పత్తి సుబ్బయ్య, ఖండే శ్యామసుందర్ లాల్ , ఉప్పరి సురేష్ కుమార్, మధు , కిరణ్, అయ్యప్ప భక్తులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రధాన అర్చకులకు విగ్రహం అందజేత



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలం ప్రధాన అర్చకులు కీడాంబి వేణుగోపాల స్వామి కి అహెూబలం సినిమా ప్రొడ్యూసర్, అహెూబిలం కాపు బలిజ అన్న సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహాన్ని అందజేశారు. సోమవారం ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాలచార్యులు స్వగృహానికి చేరుకొని లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శెట్టి విజయ్ కుమార్‌ని ఆశీర్వదించారు. అనంతరం శెట్టి విజయ్ కుమార్ మాట్లాడుతూ అహెూబిల నరసింహ స్వామి వారి సేవ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. వారి అనుగ్రహంతో ముున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: పట్టణంలోనీ డిసిసిబి బ్యాంకు వద్ద

సహకార బ్యాంకు పరిధిలోని15 పిఏసిఎస్ ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్లు సాధనకు ఉద్యమించారు.ఈ ఉద్యమంలో ప్రధానంగా ,జిఓ 36ను వెంటనే అమలుపరచడం ,రైతులకు ప్రతి సంవత్సరం చెల్లించిన షేరుధనంపై డివిడెంట్ లేదా 6శాతం వడ్డీ చెల్లించాలి వెంటనే దీనిపై చర్య తీసుకొని 2011 వ సంవత్సరం నుండి చెల్లించవలసిన డివిడెంట్ లేదా 6శాతం వడ్డీని రైతులకు చెల్లించి న్యాయం చేయాలని ,సహకార ఉద్యోగులకు 5లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్యభీమా కల్పించి ,ఉద్యోగి విధి నిర్వహణలో మరణిస్తే ఆకుటుంబానికి ఆధారం లేకుండా పోతున్నందున ప్రతి ఉద్యోగికి 25లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ కలిపించి కుటుంబాలకు భరోసా కల్పించాలని ఇవేకాకుండా న్యాయమైన డిమాండ్స్ ని వెంటనే అమలు చేయాలని నినాదాలు ఇస్తూ ధర్నా నిర్వహించారు. కోవెలకుంట్ల బ్రాంచ్ డిసిసిబి బ్యాంక్ చీఫ్ మేనేజర్ వి.అమర్నాథ రెడ్డి సహృదయంతో ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలిపి సహకరించడంతో పిఏసిఎస్ ఉద్యోగులు హర్షాన్ని వ్యక్తం చేశారు. సూపర్వైజర్లు ప్రతాపరెడ్డి,ఇస్మాయిల్ ,రామసుబ్బయ్య, బ్యాంకు సిబ్బంది కూడా ధర్నాకు మద్దతు తెలపడం తో మరింత ఉత్సాహంతో పిఏసిఎస్ ఉద్యోగులు ధర్నాను కొనసాగించారు .

ఆర్‌యూలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర - కల్లూరు : అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయలసీమ విశ్వవిద్యాలయంలో జాతీయ సేవాపథకం తరపున సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు రిజిస్ట్రార్ డాక్టర్ బి. విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. జిల్లా న్యాయ సేవాసంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన స్థానిక క్లస్టర్ యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు ఆయన వివరించారు. ఇంగ్లీష్ మరియు తెలుగులో నిర్వహించిన ఈ పోటీలకు యూనివర్సిటీలోని వివిధ విభాగాలకు చెందిన 47మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరైనట్లు డాక్టర్ విజయ్ కుమార్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డాక్టర్ పి. నాగరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. వెంకటరత్నం, డాక్టర్ బి.విజయుడు, డాక్టర్ నాగచంద్రుడు, శివప్రసాదరెడ్డి పాల్గొన్నారు.